



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, సెప్టెంబరు 30, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## బహుజన రాజ్యంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం భూమి

**కెసిఆర్ నాగలి దున్నగలడా?**

**అయినా ఆయనకు 300 ఎకరాల భూమి ఎందుకు?**

**మన పిల్లలు పైలెట్ కావాలంటే మన రాజ్యం రావాల్సిందే .**

**బహుజన రాజ్యం కోసం 500 విరాళం ఇచ్చిన తల్లి.**

**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**






(వార్తమిర్రర్ ప్రతినిధి) : ముఖ్యమంత్రి కెసిఆర్,రాజగోపాల్ రెడ్డి,రేవంత్ రెడ్డి,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,స్రవంతి రెడ్డిలు భూమి దున్నగలరా? విత్తనాలు వేయగలరా? కలుపు తీయగలరా?మరి వాల్లకు వందల ఎకరాల భూమి ఎందుకని బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. భూమి చదును చేసి వ్యవసాయం చేసే వారి భూమిని గుంజుకొని,వారికి పట్టాలివ్వకుండా అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బహుజన రాజ్యం వస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం భూమితో పాటు పట్టా ఇస్తామని హామి ఇచ్చారు. పేద,బహుజన బిడ్డలు పైలెట్ కావాలంటే బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు.తరతరాలుగా బహుజనులు కూలీలుగానే మిగిలిపోయారని, మన పిల్లలు కూడా మనలాగే కూలీలు కాకుండా ఉండాలంటే ఏనుగు గుర్తును గెలిపించాలన్నారు.కెసిఆర్ ప్రభుత్వం యువతకు నాణ్యమైన విద్య,ఉద్యోగం ఇవ్వడంలేదు,వాళ్లు మాత్రం విదేశాల్లో కూడా వ్యాపారం చేసుకుంటూ కోట్లు సంపాదిస్తున్నారని తెలిపారు.ఓట్ల సమయంలో డబ్బు మద్యం పంచి మోసం చేసి అభివృద్ధికి దూరంగా ఉంచుతున్నారని విమర్శించారు.జనగాం గ్రామంలో పార్వతమ్మ అనే వృద్ధ మహిళ తమ ఫించన్ నుండి ఐదు వందల రూపాయలు బహుజన రాజ్యం కోసం విరాళం అందజేసిందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. మా పిల్లలు బాగుపడాలంటే బహుజన రాజ్యం రావాలని ఈ సందర్భంగా ఆమె నినదించారు.తండాల్లో కనీస వసతులు కూడా కల్పించలేని ప్రభుత్వం... హైదరాబాద్ లో భవనాలు కడుతున్నామని చెప్పి మోసం చేస్తున్నారని ఆరోపించారు.సంపదకు,విద్య ఉద్యోగాలకు దూరం చేసి పేద బిడ్డలను కుట్రపూరితంగా జైలుకు పంపుతున్నారని,ఇప్పటికి జైళ్ళల్లో ఎనభై శాతం బహుజన ప్రజలే మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఇలాంటి అన్యాయం,దోపిడీ పోవాలంటే బహుజన రాజ్యం రావాలన్నారు. బహుజన రాజ్యంలో బహుజనులు వ్యాపారవేత్తలు,డాక్టర్లు,ఇంజనీర్లుగా తయారవుతారని తెలిపారు.మన భూములు మనకు దక్కుతాయని,నాణ్యమైన ఉచిత విద్య,వైద్యం అందుతాయన్నారు. యాత్ర జనగాం,ఆరెగూడెం,మర్రిబావితండ,సఫావట్ తండ,బోటిమీదితండాలలో జరిగి ంది. ఇంకా సీత్యాతండ,పోర్లగడ్డ,చిల్లపురం,వైలపల్లి గ్రామాలలో కొనసాగనుంది. యాత్రలో రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ చౌహాన్,జిల్లా నాయకులు ఏర్పుల అర్జున్,అబేందర్,వెంకటయ్య,మహిళా కన్వీనర్ కత్తుల పద్మ, మండల నాయకులు కత్తుల పరమేష్,నర్సింహ,శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.





## ఖుషీ గా ఉన్న ఏపీ ఉపాధ్యాయులు

### పీఆర్సీలలో తేడాతోనే స్పష్టం.. హరీష్ వ్యాఖ్యలపై బొత్స ఫైర్

హైదరాబాద్, వార్త మిర్రర్ : ఉపాధ్యాయుల పట్ల ఏపీ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని , కేసులు పెట్టి లోపల వేస్తున్నారని తెలంగాణ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రంగా స్పందించారు . " హరీశ్ రావు మా ప్రభుత్వంపై మాట్లాడి ఉండకపోవచ్చు . ఒక్కసారి వారు వచ్చి చూస్తే టీచర్లకు మేం చేసినవి తెలుస్తుంది . ఏపీలో ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారు . ఏపీ , తెలంగాణలో ఇచ్చిన పీఆర్సీలలో తేడా చూస్తే తెలుస్తుంది " అని బొత్స సత్యనారాయణ అన్నారు . విశాఖ రుషికొండలో పాత హోటల్ స్థానంలో కొత్త హోటల్ కడితే తప్పేంటని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు . రుషికొండలో నిర్మాణాలన్నీ సక్రమంగానే జరుగుతున్నాయని , ప్రభుత్వ కార్యాలయాలు , సీఎం కార్యాలయం నిర్మిస్తే తప్పేముందని వ్యాఖ్యానించారు . అవసరమైతే అఖిలపక్షాలను రుషికొండ తీసుకెళ్లి చూపిస్తామన్నారు . అమరావతి రైతుల ముసుగులో తెదేపా యాత్ర చేస్తోందనిరుషికొండ తీసుకెళ్లి చూపిస్తామన్నారు . అమరావతి రైతుల ముసుగులో తెదేపా యాత్ర చేస్తోందని ఆరోపించారు . తెదేపా నేతలే నేరుగా యాత్ర చేయొచ్చు కాదా? అని విమర్శించారు . అమరావతి రైతు యాత్రలో మాట్లాడుతున్న వ్యక్తి స్థిరాస్తి వ్యాపారి కాదా ? అని ప్రశ్నించారు . " మేము విశాఖను దోచుకోవాలంటే ఎప్పుడో సగం మా జేబులో ఉండేది . దేవుడి దయ వల్ల మా తాతలు , తండ్రి ఇచ్చిన ఆస్తి ఉంది . ఇంటర్ చదివే రోజుల్లోనే అంబాసిడర్ కారులో తిరిగేవాడిని " అని బొత్స సత్యనారాయణ అన్నారు .

## ఢిల్లీలో ప్రశంసలు... గల్లీలో విమర్శలా?

### కేంద్ర మంత్రుల తీరుపై మండిపడ్డ హరీష్ రావు

### నిధులు ఇచ్చి వాటా గురించి మాట్లాడాలన్నా మంత్రి



హైదరాబాద్, వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వ పథకాలు , కార్యక్రమాలను దిల్లీలో ప్రశంసిస్తూ గల్లీలో విమర్శలు చేస్తున్న కేంద్రమంత్రులు .. దమ్ముంటే రాష్ట్రానికి నిధులిచ్చి వాటా గురించి మాట్లాడాలని రాష్ట్ర మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు . ఓ వైపు అవార్డులు ఇస్తూనే మరోవైపు ప్రభుత్వ పనితీరు బాగోలేదంటూ రాజకీయ విమర్శలు చేస్తున్నారని భాజపా నేతలను ఉద్దేశించి మండిపడ్డారు . మరో మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు . ఇప్పటికే తెలంగాణకు చెందిన నాలుగు పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొట్టిందని .. మిగిలిన ఉచిత విద్యుత్ , రైతుబంధు కూడా కాపీ కొట్టి దేశవ్యాప్తం అమలు చేయాలని హరీశ్ వ్యాఖ్యానించారు . రెండురోజులకోసారి రాష్ట్రానికి వచ్చే కేంద్ర మంత్రులు .. తెలంగాణ పథకాలను చూసి నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు . రాష్ట్రానికి రూ .5,300 కోట్ల ప్రత్యేక నిధులు ఇవ్వాలన్న 15 వ ఆర్థిక సంఘం నివేదిక , మిషన్ భగీరథకు రూ .19 వేల కోట్లు ఇవ్వాలన్న నీతి ఆయోగ్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆక్షేపించారు . సీఎం కేసీఆర్ మానసపుత్రిక మిషన్ భగీరథకు అవార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం .. జల్ జీవన్ మిషన్ కు బూస్ట్ గా పనిచేస్తోందంటూ ఇచ్చిన ప్రశంసలు తెలంగాణ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు . సమస్యలకు తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తున్న నాయకుడు కేసీఆర్ అని హరీశ్ కొనియాడారు . పాదయాత్రలు , సైకిల్ యాత్రలు , మోకాళ్ల యాత్రలు చేస్తున్న నాయకులు ఎక్కడైనా నీళ్లు , విద్యుత్ గురించి మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు . ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కేంద్రం ఎన్ని ఇబ్బందులు సృష్టించినా అవార్డుల పంటతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు . అవార్డులే కాకుండా రాష్ట్రానికి నిధులు ఇవ్వాలని కోరారు .

## రాజాసింగ్ పై పీడీ యాక్ట్ కేసు విచారణ

### తీర్పు వాయిదా



హైదరాబాద్ : గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై పీడీ చట్టం వ్యవహారంలో విచారణ జరిగింది . బేగంపేటలోని గ్రీన్ ల్యాండ్ అతిథి గృహంలో పీడీ చట్టం సలహామండలి సమావేశమై ఈ కేసును విచారించింది . రాజాసింగ్ పై పీడీ చట్టం నమోదు చేయడానికి గల కారణాలను , ఆధారాలను మంగల్ హాట్ పోలీసులు ఇప్పటికే పీడీ చట్టం సలహామండలికి అందించారు . చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజాసింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు . రాజాసింగ్ భార్య ఉషాబాయి , ఆయన తరపు న్యాయవాది కరుణాసాగర్ సలహా మండలి ఎదుట హాజరయ్యారు . తనపై అక్రమంగా పీడీ చట్టం నమోదు చేసినట్టు రాజాసింగ్ సలహామండలి ఎదుట వాదనలు వినిపించారు . రాజాసింగ్ సతీమణి ఉషాబాయి కూడా దీనిపై ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు . ఇరు వైపులా వాదనలు విన్న పీడీ చట్టం సలహామండలి తీర్పును రిజర్వ్ చేసింది . 3..4 వారాల్లో దీనిపై తీర్పు వెలువడే అవకాశం ఉందని రాజాసింగ్ తరపు న్యాయవాది వెల్లడించారు.



## రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే ఛాన్స్

### పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు

హైదరాబాద్, వార్త మిర్రర్ : తెలంగాణలో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది . నల్గొండ , సూర్యపేట , యాదాద్రి భువనగిరి , వికారాబాద్ , సంగారెడ్డి , మెదక్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది . ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది . కొమురుం భీం ఆసిఫాబాద్ , మంచిర్యాల , కరీంనగర్ , పెద్దపల్లి , జయశంకర్ భూపాలపల్లి , ములుగు , భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం , మహబూబాబాద్ , వరంగల్ , హన్మకొండ , జనగాం , సిద్దిపేట , రంగారెడ్డి , హైదరాబాద్ , మేడ్చల్ మల్కాజిగిరి , కామారెడ్డి , మహబూబ్ నగర్ , నాగర్ కర్నూల్ , వనపర్తి , నారాయణపేట , జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది . ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది . శుక్రవారం రాష్ట్రంలోని చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది . శనివారం నాడు రంగారెడ్డి , వికారాబాద్ , సంగారెడ్డి , మహబూబ్ నగర్ , నాగర్ కర్నూల్ , వనపర్తి , నారాయణపేట , జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఒక ప్రటకనలో పేర్కొంది .

## దేశమే ధనికం.. ప్రజలు నిరుపేదలే!

### కేంద్రమంత్రి గడ్కరీ వ్యాఖ్యలు



నాగ్‌పూర్, సెప్టెంబర్ 29: దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న పేదరికంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా..దేశం అభివృద్ధి చెందినా.. ప్రజలు మాత్రం నిరుపేదలుగా మారిపోతున్నారని తెలిపారు. 'భారత్ వికాస్ పరిషత్' గురువారం నిర్వహించిన సమావేశంలో గడ్కరీ మాట్లాడారు. ఆకలి, నిరుద్యోగం, కులం, అంటరానితనం, ద్రవ్యోల్బణంలాంటి సమస్యలతో దేశం సతమతమవుతున్నదని వ్యాఖ్యానించారు. దేశంలో ధనికులు, పేదల మధ్య అంతరం భారీగా పెరుగుతున్నదని, ఇది సమాజ పురోగమనానికి మంచిదికాదని ఆందోళన వ్యక్తంచేశారు. దీన్ని అధిగమించాల్సిన అవసరముందన్నారు. సమాజంలో ఆర్థిక, సామాజిక సమానత్వం నెలకొల్పాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. పేద, ధనిక వర్గాల మధ్య అసమానతలు తొలగించేందుకు విద్య, వైద్యం, సేవల రంగాల్లో కృషిచేయాలని సూచించారు.


## ఆహ్వానం

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో

పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

మండల కేంద్రాలలో పనిచేయడానికి

కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జి

9199492224 50



## చాగల్ సర్పంచ్ పోగుల సారంగపాణి మనవడు నియన్ష్ మొదటి జన్మదినం వేడుకలకు హాజరైన తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 29 : స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం : స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఈ.అర్.ఎల్ గార్డెన్స్ నందు పోగుల పద్మ సారంగపాణి మనవడు, పోగుల రమ్య కార్తీక్ ల కుమారుడు నియన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హాజరై పోగుల నియన్ష్ ఆశీర్వదించి కేక్ కట్ చేయించి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవల్లి కృష్ణారెడ్డి, జనగామ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు తెరాస రాష్ట్ర నాయకులు బెల్దే వెంకన్న, చిల్పూర్ మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చిన్న పెండ్యాల సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుర్ల శంకర్, జనగామ జిల్లా ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పల్లి ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, నమిలిగొండ ఎంపీటీసీ రజాక్ యాదవ్, మీదికొండ మాజీ సర్పంచ్ నగరబోయిన యాదగిరి, మారపాక సుధాకర్ ( బాబు ), కోతి రాములు, పోగుల సుధాకర్, కుమార స్వామి గౌడ్, వెంకటేష్ నాయక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రజల సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం చేయాలి.

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలో గుండాల మండలం. మరి పడగా గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరించిన బూడిద బిక్షమయ్య గౌడ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆలేరు నియోజక వర్గంలో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని ప్రతినిత్యం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజల్లో మమేకమై ఉండాలని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల సమస్యలపై ప్రభుత్వంతో. పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గుండాల మండల బిజెపి అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దుర్గా మాత మండపాలను సందర్శించి, అమ్మ వారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 29 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎన్.ఎల్.బీ నగర్, షాపూర్ నగర్ హెచ్.ఎం.టీ సొసైటీ లో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాలను మాజీ ఎమ్మెల్యే, బీజేపి రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు మరియు ప్రజలంతా అమ్మ వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువా కప్పి సత్కరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## పాష్ కాలనీలో బతుకమ్మ చీరల పంపిణీ

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ లోని పాశ్ కాలని ఫేస్2 లయన్స్ క్లబ్ భవన్ వద్ద రేషన్ కార్డులు ఉన్నవారికీ తెలంగాణ బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి దుర్గాదీప్ లాల్ చౌహాన్, స్థానిక 16వ వార్డు డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మెప్మా వీబీకే లు సుగుణ, భాగ్యలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు



## పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం ఈదమ్మ బండ తండాలో పిడుగుపాటుకు మృతి చెందిన రుక్మిణి కుటుంబాన్ని పరామర్శించి జరిగిన సంఘటన లో భాగంగా మృతుల కుటుంబాలకు ఐక్యత ఫౌండేషన్, నాన్కు,రుక్మిణీ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఐక్యత ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొని సహాయం అందించారు

# ప్రభుత్వం ప్రకటించిన బంధులే టిఆర్ఎస్ కొంప ముంచుతున్నాయి!

## ప్రభుత్వ సంక్షేమం పథకాల చిక్కుల్లో చిక్కుకున్న సర్కార్



యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజల మెప్పు పొందిన ప్రభుత్వం. కానీ దళిత బంధుతో మొదలయింది టిఆర్ఎస్ పార్టీ పతనం ! దళిత బంధు కొందరికి చెందిన మిగతా దళితులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారు. బీసీ లోని అన్ని కులాలు బీసీ బందు కావాలని పట్టుబడుతున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారు. రైతు భీమాతో ప్రజల్లో పేరు తెచ్చుకున్న ప్రభుత్వం. చేనేత భీమా ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమ చిక్కుల్లో పడింది. ! ఇప్పుడు బీసీలంతా బీసీ బీమా ప్రకటించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నవి ఒకవైపు బంధు, ఒకవైపు భీమా, మరొకవైపు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు. " మొదలైంది టిఆర్ఎస్ కు కష్టకాలం తొందరపాటు నిర్ణయాలతో ఓట్ల కోసం కులాలను మభ్యపెట్టి తీసుకువచ్చే ఈ సంక్షేమం పథకాల వల్ల టిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయం అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. డబల్ బెడ్ రూమ్ ల పరిస్థితి కూడా అంతే. ఇచ్చేది కొందరికి. రానివారంతా ప్రభుత్వానికి వ్యతిరేకులే అనేది నిజం. తెలం గాణ ప్రభు త్వం ఎన్ని మంచి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి. ప్రజల నుంచి వ్యతిరేకత ఎక్కువవుతుంది అనేది నిజం. రాబోయే రాష్ట్ర ఎన్నికల్లో! జిహెచ్ఎంసి ఎన్నికల్లో వరద బాధి తులకు ఇచ్చిన పదివేల రూపాయల పరిస్థితి. ప్రతిపక్షాలకు ఉపయోగపడినట్టు రేపు జరగబో యే ఎన్నికల్లో కూడా ప్రతిపక్షాలకే మేలు జరుగుతుంది అనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.

# ప్రభుత్వ భూములను కాపాడండి, పేద ప్రజలకు ఇండ్ల స్థలాలను పంచండి

## సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేశ్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 29 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : కుత్బుల్లాపూర్ మండలంలో వేలాదిమంది నిరుపేదలు స్వంత స్థలాలు లేక వేలాది రూపాయలు కిరాయికి కట్టుకొని చాలా కష్టాలతో బతుకు వెళ్ళదిస్తున్నారని అలాంటి ప్రజలకు భూమిని పంచి ఇస్తే బాగుంటుందని ముఖ్దుం నగర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం ఆయుతుంటే అధికారులు తూతుమంత్రంగా చర్యలు తీసుకుంటూ 2,3 గదులను కూల్చేసి మిగితవాటిని అలాగే ఉంచడం దేనికి సంకేతం అంటే మిగతావి సక్రమమా అని ప్రశ్నించారు. ఇన్ని రోజులు పోలీస్ బందోబస్తు లేకపోవడం వల్ల కూల్చలేకపోయామని చెప్పిన అధికారులు ఇప్పుడేమో పేద ప్రజలు వస్తే మూడు స్టేషన్ల్ సిబ్బంది,సిఐ లు ఎలా వచ్చారు అని అన్నారు. పేద ప్రజలకు ఒక న్యాయం కబ్జాదారులకు ఒక న్యాయమా ఇప్పుడు ఉన్న స్థలమైన భవిష్యత్తులో నైనా కాపాడబడలంటే పేద ప్రజలకు పంచాల్సిందేనని అన్నారు. అలాగే వదిలేస్తే కచ్చితంగా ఆక్రమణకు గురవుతాయని అన్నారు. కబ్జాదారులకు సహకరిస్తే అరాచకం కూడా పెరుగుతుందని ఉదాహరణకు కబ్జాదారులు రెవిన్యూ అధికారులను,జర్నలిస్ట్ లపై దాడి చేశారని అలాంటి వారిని ప్రోత్సహిస్తే ఎన్నటికైనా ప్రమాదమేనని కావున వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో ఇండ్లు లేని పేద ప్రజలను సమీకరించి పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ అంశాన్ని కలెక్టర్ కి,రెవెన్యూ మంత్రికి, చివరి ప్రయత్నంగా హైకోర్టు కూడా ఆశ్రయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి దుర్గయ్య, కోశాధికారి సదానంద,కార్యవర్గ సభ్యులు రాములు,సహదేవ్,నాయకులు సత్యవతి,సుధాకర్,నరేంద్ర చారీ,నర్సయ్య,సామెల్, ఇమామ్, రాములు మెస్త్రి, ముసలెయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ ఉప్పుల రాములు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన జంగారెడ్డిపల్లి ప్రజలు

## బిజెపి .కాంగ్రెస్ ను వీడి టిఆర్ పార్టీ లో చేరిన 50 మంది జంతుక అల్లాజీ మాజీ వార్డ్ నెంబర్



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి జంగారెడ్డి పల్లి గ్రామంలో మాజీ వార్డ్ నెంబర్ జంతుక అల్లాజి ఆధ్వర్యంలో 50 మంది ప్రజలు యువకులు టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి అనురాధ పత్య నాయక్. అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. మాజీ వార్డ్ నెంబర్ జంతుక అల్లాజీ. టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన 50 మంది ప్రజలు జంతుక శ్రీను. జంతిక గిరి. జంతుక వెంకటయ్య. జంతుక అంజయ్య. బచ్చల కూర నరసింహ. కొమ్ము నరసింహ. కొమ్ము వెంకటయ్య. బచ్చలకూర శేఖర్. ఒగ్గు బాలయ్య. ఒగ్గు మల్లేష్. కాటిక రామచంద్రి. కంబాలపల్లి అంజయ్య. బచ్చలకూర బక్కయ్య. కంబాలపల్లి అంజయ్య. ఉప్పల జానయ్య జంతుక గెలవయ్య జంతుక జంగయ్య జంతుక శ్రీశైలం జంతిక పర్వతాలు జంతిక ఎదమయ్యా జంతుక యాదయ్య జంతక శ్రీశైలం కాటిక రాములు జంతుక గణేష్ జంతిక జాదయ్య జంతిక యాదయ్య జంతిక మల్లయ్య నరసింహ జంతిక యాదగిరి నరసింహ దుండు పర్వతాలు శ్రీరాముని జంగయ్య ఎండి జాంగిర్ కుమ్మరి యాదయ్య మద్ద మల్లేష్ బచ్చలకూర మల్లేష్ శ్రీకృష్ణ ఈ కార్యక్రమంలో బిజెపిని కాంగ్రెస్ను వీడి 50 మంది యువకులు టిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపడం జరిగింది కేసీఆర్ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎంతో చైతన్యంగా పార్టీలోకి చేరడం జరుగుతుంది మాజీ వార్డ్ నెంబర్ జంతిక అల్లాజి టిఆర్ఎస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని పెంచుతూ ఏ పార్టీ చేయలేని పనులు మన టిఆర్ఎస్ పార్టీ చేస్తుందని ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ జంతుక అల్లాజీ మాజీ వార్డ్ నెంబర్ అనుక్షణం పోరాడుతున్న వ్యక్తిగా ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకున్నాడు అల్లాజీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన జంగారెడ్డిపల్లి బిజెపి కాంగ్రెస్ నేతలు

# జడ్పిటిసి అనురాధ పత్య నాయక్ ముఖ్యఅతిథి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి జంగారెడ్డి పల్లి గ్రామంలో మాజీ వార్డ్ నెంబర్ జంతుక అల్లాజి ఆధ్వర్యంలో 50 మంది ప్రజలు యువకులు టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి అనురాధ పత్య నాయక్. అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. మాజీ వార్డ్ నెంబర్ జంతుక అల్లాజీ. టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన 50 మంది ప్రజలు జంతుక శ్రీను. జంతిక గిరి. జంతుక వెంకటయ్య. జంతుక అంజయ్య. బచ్చల కూర నరసింహ. కొమ్ము నరసింహ. కొమ్ము వెంకటయ్య. బచ్చలకూర శేఖర్. ఒగ్గు బాలయ్య. ఒగ్గు మల్లేష్. కాటిక రామచంద్రి. కంబాలపల్లి అంజయ్య. బచ్చలకూర బక్కయ్య. కంబాలపల్లి అంజయ్య. ఉప్పల జానయ్య జంతుక గెలవయ్య జంతుక జంగయ్య జంతుక శ్రీశైలం జంతిక పర్వతాలు జంతిక ఎదమయ్యా జంతుక యాదయ్య జంతక శ్రీశైలం కాటిక రాములు జంతుక గణేష్ జంతిక జాదయ్య జంతిక యాదయ్య జంతిక మల్లయ్య నరసింహ జంతిక యాదగిరి నరసింహ దుండు పర్వతాలు శ్రీరాముని జంగయ్య ఎండి జాంగిర్ కుమ్మరి యాదయ్య మద్ద మల్లేష్ బచ్చలకూర మల్లేష్ శ్రీకృష్ణ ఈ కార్యక్రమంలో బిజెపిని కాంగ్రెస్ను వీడి 50 మంది యువకులు టిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపడం జరిగింది కేసీఆర్ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎంతో చైతన్యంగా పార్టీలోకి చేరడం జరుగుతుంది మాజీ వార్డ్ నెంబర్ జంతిక అల్లాజి



టిఆర్ఎస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని పెంచుతూ ఏ పార్టీ చేయలేని పనులు మన టిఆర్ఎస్ పార్టీ చేస్తుందని ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ జంతుక అల్లాజీ మాజీ వార్డ్ నెంబర్ అనుక్షణం పోరాడుతున్న వ్యక్తిగా ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకున్నాడు



## డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి: సునీత రాము యాదవ్

వార్త మిర్రర్, మల్కాజ్గిరి : గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ మేకల సునితా రాము యాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో జరుగుతున్న అక్రమా నిర్మాణము గురించి కాలని వాసులు కార్పొరేటర్ దృష్టి కి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనే జిహెచ్ఎంసి అధికారుల తో మాట్లాడి అక్రమంగా నిర్మించిన ప్రహరి గోడను కూల్చి వేయించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కాలని వాసులు కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలిపారు.

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ :** దేవి నవరాత్రిఉత్సవాల సందర్భంగా గౌతంనగర్ డివిజన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పక్కన ఉన్న దుర్గ భవాని ఆలయంలో గురువారం కార్పొరేటర్ మేకల సునితా రాము యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజల్లో భక్తి భావం పెంపొందుతుందని తెలిపారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.



## కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎన్నో పథకాలు అమలు చేస్తుంది

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్: మోత్కూరులో పట్టణ కేంద్రంలో నరేంద్ర మోడీ జన్మదిన ఉత్సవాల సందర్భంగా జిల్లా రైతు సదస్సులో మాట్లాడుతున్నబూడిద బిక్షమయ్యగౌడ్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని హెచ్చరించారు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎన్నో పథకాలు అమలు చేస్తుంది కానీ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని పట్టించుకోవడం లేదు రైతులకు యురియా సబ్సిడీ తోటి కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది త్వరలోనే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది రైతులకు మేలు జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు భారతీయ కిసాన్ మోర్చా నాయకులు మోత్కూరు బిజెపి నాయకులు పాల్గొన్నారు



## పిడుగు పాటుకు గుర్తై ఇద్దరు గిరిజనులు మృతి

### పరామర్శించి 20,000/- ఆర్థిక సహాయం అందజేసిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం మండల పరిధిలోనీ బొల్లంపల్లి గ్రామ పంచాయతీ ఇదమ్మా తండాకు చెందిన గిరిజనులు నాన్కు, రుక్మిణి లు బుధవారం రోజు పిడుగు పాటుకు అక్కడిక్కడే మృతి చెందరు.ఈ విషయం తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి.వారి రెండు కుటుంబాలకు పరామర్శించి,10,000/–చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబాలకు ఏదైనా సహాయం అందేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అపర్ణ తిర్మల్ రావు, ఉప సర్పంచ్ రాజు నాయక్, మాజీ సర్పంచ్ లాలు నాయక్, వెల్దండ మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, పెద్ద పూర్ సర్పంచ్ గోరటి శ్రీను, అమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్, నాగర్ కర్నూల్ జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు గుమ్మా కొండ రాజు,సుమన్ నాయక్, సతీష్, శివకుమార్, గుజ్జరి గోపి.జంతుక కిరణ్,శ్రీ ఆదివాసీ, శివ, రామస్వామి, తదితరులు ఉన్నారు.



## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

### గోలి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన సూర్య భాయ్ యూత్

### ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు గుమ్మకొండ రాజు ను సన్మానించిన సూర్య భాయ్ యూత్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : కల్వకుర్తి మున్సిపాలిటీలో సూర్య భాయ్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెరాస రాష్ట్ర నేత గోలి శ్రీనివాస్ రెడ్డి తధానతరం షాలువతో కమిటీ సభ్యులు టి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించారు ఈ కార్యక్రమంలో సూర్యా భాయ్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు మల్లేష్, శ్రీకాంత్, కిరణ్, కడారి మల్లేష్,అరవింద్, రాము, సాయి, మహేష్, లక్ష్మికాంత్, పెద్దా పూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మకొండ రాజు, ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్ సుభాష్, జిఎస్ఆర్ యువసేన నాయకులు శివకుమార్, రాజశేఖర్, సతీష్, కిరణ్, సుమన్ నాయక్, శ్రీ ఆదివాసి,గుజ్జరీ గోపి.తదితరులు పాల్గొన్నారు



## శెట్టిపల్లి ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ గోదాదేవి ఎగిరిశెట్టి సత్యం

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి శెట్టిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మన తెలంగాణ రాష్ట్ర అడపడుచులందరికి బతుకమ్మ చీరలు అందించడం జరిగింది. మన గ్రామంలో దేవాలయం దగ్గర యంగ్ డైనమిక్ లీడర్,గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం మన శెట్టిపల్లి గ్రామ అడపడుచులందరికి ( మహిళలకి ) బతుకమ్మ చీరలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ అర్జున్ రావు పంచాయతీ సెకరేటరీ .లక్ష్మణ్ ,ఉప సర్పంచ్ వెంకటయ్య, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వెంకటయ్య, అర్థం జగదీశ్వర్,వెంకటేశ్వర్లు,బైండ్ల జంగయ్య, ఎల్లయ్య పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది



## చినుకు పడితే నరకమే.. పరిష్కారంచూపని పాలకులు..

మర్రిగూడ, వార్త మిర్రర్ :వర్షాకాలం వచ్చిందంటే యరగండ్ల పల్లి గ్రామ వాసుల కష్టాలు వర్ణనాతీతం. వర్షం వచ్చినప్పుడల్లా బురద రోడ్లపై ప్రయాణం ఎలా సాగించాలని ఆందోళనలో ప్రజలున్నారు. ఏటా ఈ తిప్పలు పడాల్సిందేనా? మా బతుకులు మారవా? అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులకు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. గ్రామంలో నిపలు కాలనీలు వాన పడితే పలు ప్రాంతాలు బురదమయం అవుతున్నాయి. మర్రిగూడ మండలం యరగండ్ల పల్లి గ్రామంలో ప్రధాన రహదారి చినుకు పడితే చిత్తడిగా మారిపోతుంది. ప్రధాన రహదారి నుండి గ్రామంలో కి వెళ్ళే దారి కొద్దిపాటి వర్షపు నీటికి నీరు నిల్వ ఉండి చిత్తడిగా మారిపోతోంది. ఈ రహదారి వెంట నిత్యం ప్రజా ప్రతినిధులు అధికారులు వెళ్తున్నప్పటికీ రోడ్డు దుస్థితిని పట్టించుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. రోడ్డు అధ్వానంగా మారడంతో వాహనచోదకులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని వెళ్లాలంటే యరగండ్ల పల్లి గ్రామం దాటే వెళ్ళాలి.పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవటంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిలో వర్షపు నీరు నిలువ లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్న తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

## సమస్యలు ఉంటే జనరల్ బాడీ సమావేశంలో చర్చించుకోవాలి: రావుల అంజయ్య



వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : ముత్యాలరావు కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్న తనపై కొంతమంది అసత్య ఆరోపణలు చేయడం సరికాదని ఏవైనా సమస్యలు ఉంటే సొసైటీ జనరల్ బాడీ సమావేశంలో చర్చించుకోవాలని ముత్యాలరావు కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు రావుల అంజయ్య అన్నారు. గురువారం జె జె నగర్ లోని మహాబోధి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో రావుల అంజయ్య మాట్లాడుతూ11జనవరి 2022 రోజు సొసైటీ నూతన కమిటీ ఎన్నిక అయిందని తెలిపారు. కమిటీ ఏర్పడిన తర్వాత కాలనీలో వినాయకుడి దేవాలయంకు లక్షా 50 వేల రూపాయలతో ప్రహరి గోడ నిర్మాణం చేశామని, సొసైటీ, టిఆర్ఎస్ పార్టీ సహకారంతో 2 లక్షల 50 వేల రూపాయలతో కాలనీలో 27 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, కాలనీలో అన్ని రోడ్లకు సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని, మహాబోధి ఫంక్షన్ హాల్ కు మూడు లక్షల 50 వేల రూపాయలతో ఫ్లెక్సీ సీలింగ్ ఏర్పాటు చేశామని, స్కూల్ గ్రౌండ్ అభివృద్ధి చేయాలని ప్రతిపాదన పెట్టినట్లు తెలిపారు.సొసైటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని చూస్తున్న తనపై కొంతమంది పనిగట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తూ గోడ పోస్టర్లు అతికించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సొసైటీలో ఏవైనా సమస్యలు ఉంటే జనరల్ బాడీ సమావేశంలో చర్చించుకుని నివృత్తి చేసుకోవాలని అంతేకానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ పరువుకు బంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శుక్రవారం ఉదయం మహాబోధి ఫంక్షన్ హాల్ లో జరిగే జనరల్ బాడీ సమావేశానికి కాలనీవాసులు అందరూ హాజరై తమ యొక్క సందేహాలు నివృత్తి చేసుకోవాలని రావుల అంజయ్య కోరారు. సమావేశంలో కాలనీ లో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇతర అంశాలపై చర్చించుకోవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు వై కొండలరావు, కె ప్రభాకర్, యాదయ్య పాల్గొన్నారు.

# పౌష్టికాహారమే దేశ ప్రగతికి సోపానం

## గర్భిణులు,బాలింతలు,చిన్నారులు, బాలికలకు పౌష్టికాహారం అందించాలి : సీడీపీఓ అవంతిక



రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ.....గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులకు మెరుగైన పోషకాహారం అందించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని సీడీపీఓ అవంతిక అన్నారు గురువారం మండలంలోని పోచం పల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ కేంద్రంలో పోషక మసోత్సవల సందర్భంగా నిర్వహించిన పోషణ మాసం, పోషణ అభియాన్ కన్వర్జెన్స్ సమావేశంలో సీడీపీఓ అవంతిక మండల సూపర్ వైజర్ సంధ్య రాణి పాల్గొని మాట్లాడారు.మండలంలో0– 5 ఏండ్లలోపు చిన్నారులు ఎంత మంది ఉన్నారన్నారు.వారిలో బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి వారికి ఎలాంటి పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు.ఇంటింటికి అంగన్‌వాడీ కార్యకర్తలు వెళ్లి బలహీనంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకోవాలని అడిగారు .రక్తహీనతతో ఉన్న మహిళలు, కిశోర బాలికలకు వైద్య సేవలు అందించాలన్నారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బాలికల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషన్ అభియాన్ లో గర్భిణీలకు ఆరోగ్యరక్షణ, రక్తహీనత నివారణ పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పరిశుభ్రత వంటి ఈ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు బలమృతం అలాగే పోషకాలు తినిపించాలన్నారు రెండు సంవత్సరాల వరకు కంటికి రెప్పలా కాపాడుకొని పౌష్టికాహారం ఇవ్వాలని అన్నారు మొదట పర్యవేక్షణ (గ్రోత్ మానిటరింగ్) 0–6 ఏండ్లలోపు పిల్లల బరువు తూకడం వారిలో లోప పోషణ పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. పోషకాహార పధార్తల ఆహారం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజా చైతన్యం తీసుకురావాలన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగుల రమణరెడ్డి అంగన్వాడీ టీచర్స్ రజిత కల్పన లలిత రమ , రేణుక దేవి, సరోజన, ప్రాజెక్టు అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## మీడియా కన్వీనర్ గుండా నిరంజన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మైనంపల్లి

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : మల్కాజ్గిరి మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ పుట్టినరోజు సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు నిరంజన్ శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్టింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గ ములో టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ,రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్న నిరంజన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమములో పలువురు టి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీత లక్ష్మారెడ్డికి ఆహ్వానం

### రాష్ట్ర సగర మహిళా సంఘం

యాదాద్రి వార్త మిర్రర్ : ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఘాట్లో శనివారం నిర్వహించనున్న బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీత లక్ష్మారెడ్డి నీ ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర మహిళా సగర సంఘం కోశాధికారి తంగిడి పల్లి పల్లవి. రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ సాగర్ బతుకమ్మ కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చిన సునీత లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో. ఎడల రవి సాగర్ దిండి రామస్వామి ఎర్రం శెట్టి సీతారాం మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జి ఎస్ ఆర్ యువసేన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి

### ఉప్ప సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుమ్మకొండ రాజు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో జిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. గోలి శ్రీనివాస్ రెడ్డి కి క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి స్నేహభావంతో ముందుకు సాగాలన్నారు. యువత సమాజ హితం కోసం రాజకీయ రంగంలోకి అడుగు వేయాలన్నారు. యువకుల పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మకొండ రాజు, ఆమన గల్లు మార్కెట్ డైరెక్టర్ సుభాష్,మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, జిఎస్ఆర్ యువసేన నాయకులు శివకుమార్, రాజశేఖర్, సతీష్ కిరణ్, సుమన్ నాయక్, శ్రీ ఆదివాసి, గుజ్జరీ గోపి టోర్నమెంట్ నిర్వాహకులు మహేష్, అతిఫ్ బారీ, షఫీ, బబ్లు, ఖదీర్, క్రీడాకారులు, తదితరులు ఉన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం జీడిపల్లి తండా గ్రామ పంచాయతీకి చెందిన సభావర్ట్ తారా సింగ్ నాయక్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చెక్కు అందజేశారు. బడుగు బలహీన వర్గాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో సహాయపడుతుందని, ముఖ్యమంత్రి సహాయనిధి నిధులతో ఎంతోమంది కుటుంబాలు బాగుపడ్డాయని ఎమ్మెల్సీ కసిరెడ్డి అన్నారు. పేద కుటుంబాల ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ కసిరెడ్డి అన్నారు. జిడిపల్లి తండాకు చెందిన సభావట్ తారా సింగ్ నాయక్ కి సీఎంఆర్ఎఫ్ చెక్కు 36వేల చెక్కును జీడిపల్లి తాండ గ్రామ మాజీసర్పంచ్ బీమ్లా నాయక్, గోవిందు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. జీడిపల్లి ,జీడిపల్లి తండా మాజీ సర్పంచ్ పాత్లావత్ బీమ్ల నాయక్, సభా వత్ గోవిందు నాయక్ పాల్గొన్నారు.



## పోడు భూముల పంపిణీకై ఆర్జీ దారుల అవగాహన సమావేశం

రేగొండ : వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో గురువారం ఆర్జీదారులకు రేగొండ మండల తహసీల్దార్ షరీఫొద్దిన్, అడవి శాఖ అధికారి ఎన్.రాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో పోడు భూముల పట్టాలకై ఆర్జీ పెట్టుకున్న వారిలో ఎస్టీ కుటుంబాలకు చెందిన వారు 19 మంది గాను నాన్ఎస్టీలు 254 కుటుంబాలు మొత్తం కలిసి 273 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇందులో భూమిపరంగా ఎస్టిలకు 59 ఎకరాలు నాన్ఎస్టిలకు 707 ఎకరాలు మొత్తంగాను 766 ఎకరాలకు దరఖాస్తులు స్వీకరించడమైనది అన్నారు. ఇట్టి దరఖాస్తుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే చేసి భూమి పత్రాలు అంద జేయుట కొరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ సర్పంచ్ మెరుగు విజయకుమార్ యాదవ్, అటవీ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ పోరిక లక్ష్మా నాయక్, ఉప సర్పంచ్ నీరటి రంజిత్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఆర్ ఐ నరేష్ కుమార్, ఎఫ్ ఆర్ సి కమిటీ సభ్యులు, దరఖాస్తుదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్

వార్తా మిర్రర్, మేడ్చల్ బ్యూరో : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అంతాయిపల్లి , శామీర్‌పేటలోని సమీకృత జిల్లా అధికారుల సముదాయం వైద్య & ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా మన తెలంగాణలో బతుకమ్మ పండుగను ఆడపడుచులు అంగరంగ వైభవంగా నిర్వహించడం ప్రతి సంవత్సరం కొనసాగుతుందన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ఆవరణంలో మహిళా ఉద్యోగులు బతుకమ్మను పేర్చి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషు పద్మ, డి పి హెచ్ ఎన్ ఓ అనిత, సీనియర్ అసిస్టెంట్, శ్రీమతి మంజుల,డి పి ఓ(ఎన్ హెచ్ ఎమ్) అన్నపూర్ణ, సీనియర్ అసిస్టెంట్ పద్మ సీనియర్ అసిస్టెంట్ కార్యాలయ సిబ్బంది జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



### అల్లందేవి చెరువు గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని అల్లందేవి చెరువు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సుర్యి యాదయ్య గౌడ్, ఎంపీడీవో నర్సింహ్మారావు కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్యి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో సీఎం కేసీఆర్ నిండైన ప్రేమ ఉంటుందని దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా మహిళలకు అన్నగా,పెద్ద కొడుకుగా సీఎం కేసీఆర్ పంపిస్తున్న పుట్టింటి కానుక బతుకమ్మ చీర అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బద్దం సునిత, పంచాయతీ కార్యదర్శి చాంద్ పాషా, వార్డ్ సభ్యులు జయమ్మ,కారోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



### చింతలపల్లి గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ మంజుల యాదయ్య

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల్ చింతలపల్లి గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ మంజుల యాదయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి ఆడపడుచులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ సెక్రెటరీ శివకుమార్ ఉప్ప సర్పంచ్ ఆయిల్ మహేష్ గౌడ్ వార్డ్ మెంబర్లు యాదయ్య , పుష్పలత యాదయ్య, శోభ సుమిత్రమ్మ ,చంద్రశేఖర్, నారాయణమ్మ జర్నలిస్ట్ కొప్పు మహేష్ గ్రామంలోని వివిధ పార్టీల పెద్దలు పాల్గొన్నారు



### ఆమనగల్లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

#### ఇటు తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ.. అటు భక్త మార్కండేయ

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 ఆమనగల్ : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి గుర్రం గుట్ట దగ్గర ఉన్న స్థలంలో వీరవనిత చాకలి ఐలమ్మ బొమ్మ తీసి వేయమని భక్త మార్కండేయ సంఘం పద్మశాలివాసులు కోరారు మరోవైపు రజక సం ఘం తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వారసులైనటువంటి రజక సంఘం ఈ స్థలం మా తాత ముత్తాతల నాటి స్థలం అంటూ రజక సంఘం చాకలి ఐలమ్మ వారసులు చెప్ప డం జరిగింది వారి ఇరువురు మధ్య కలకలం చోటుచేసుకుంది సంఘటన స్థలానికి పోలీ సులు వచ్చి గొడవను ఆపడానికి ప్రయత్నం చేశారు అయినా ఇరువురి మధ్య గొడవ పెద్దది కా వడంతో పోలీసులు లాటరీ చార్జి చేశారు ఈ సంఘటనలో పలువురి మహిళలు గాయ పడ్డారు సంఘటన స్థలానికి చేరుకున్న షాద్నగర్ ఏసిపి కుశల్కర్ చేరుకొని ఇరు వర్గాలను సంఘటన స్థలం నుంచి పంపించడంతో సమస్య నెమ్మదిగా వచ్చిందని చెప్పవచ్చు



### ప్రజల్లో నమ్మకం ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం మాడ్గుల జూనియర్ కళాశాల ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు కళాశాల మైదానం (గ్రౌండ్) చదును చేయించడం జరిగింది అలాగే విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యము కొరకు కళాశాల ముందు బస్సు ప్రాంగణం నిర్మాణం చేయుటకు కళాశాల ప్రిన్సిపల్ శ్యామల దేవితో కలిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బట్టు కిషన్ రెడ్డి గారు మార్కింగ్ చేసి పని ప్రారంభించడం జరిగినది

## పద్మశాలి భవనము నిర్మాణానికి స్థలం కేటాయించాలని మంత్రికి వినతి



వార్త మిర్రర్ జవహర్ నగర్ : జవహర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి భవన్ కు స్థలం కేటాయించాలని జవహర్ నగర్ పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు అన్నారు. ఈ మేరకు జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో గురువారం కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత 30 ఏళ్ల నుంచి పద్మశాలి కులస్తులు నివసిస్తున్నారని అన్నారు. సుమారు 30 వేల మంది పద్మశాలి కులస్తులు ఉంటారని పేర్కొన్నారు. పద్మశాలి కులస్తుల్లో నిరుపేదలు అత్యధికంగా ఉన్నారని తెలియజేసారు. సంఘం కార్యక్రమాలు, శుభాకార్యాలు జరుపుకునేందుకు సంఘానికి స్థలము లేదని, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పద్మశాలి భవన్ కోసం అనువైన స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కులస్తులు కోరారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి మల్లారెడ్డి వెంటనే స్థలం కేటాయిస్తామని, భవన నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏ కె మురుగేష్, నాయకులు సుబ్రహ్మణ్యం, పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య, మాజీ అధ్యక్షులు కుందారపు బాను పోచయ్య, ప్రతినిధులు సుంచు సిద్దిరాములు, రేగొండ ముకుందం, కందికట్ల శ్రీనివాస్, ఎల్లా శివరాములు, రేగోటి సురేష్, ఎస్ మార్కండేయ, కొకుంట్ల సత్యనారాయణ, కోమటి శాలి కృష్ణ, తాటి బలరాం, రాజు బొమ్మ రమేష్, కుందారపు నరసింహ, చిరుమల్ల నరసింహ, సిఎచ్ శారద తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల సింగారం గ్రామంలో సహపంక్తి భోజనాలు



చౌటుప్పల్, వార్త మిర్రర్: గత ప్రభుత్వాలు హయాల్లో దళితులు వివక్షతకు గురయ్యారు. కెసిఆర్ పాలనలో దళితులు ఆర్థిక పరిపుష్టి పొందుతున్నారని చౌటుప్పల్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పురపాలక పరిధిలోని తాళ్ల సింగారం గ్రామం దళిత వాడల్లో దళిత సమ్మేళనం నిర్వహించారు. సహపంక్తి భోజనాలు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల ఆర్థిక అభివృద్ధికి ప్రవేశపెట్టిన దళిత బంధు దేశానికి ఆదర్శమని అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. దేశాన్ని పాలిస్తున్న బీజేపీ పార్టీకి ఓటు వేస్తే మోటర్లకు మీటర్లు తప్పవని హెచ్చరించారు. బిజెపి దళిత వ్యతిరేక పార్టీగా చరిత్రలో ఉందని అన్నారు. మునుగోడు లో జరగబోయే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ బాబా షరీఫ్,గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బొంగు నగేష్, నాయకులు బత్తుల స్వామి, నల్ల గణేష్, గుత్తా శ్రీధర్ రెడ్డి, సుక్క మల్లయ్య, సుక్క నరసింహ, బొంగు మల్లేష్, బొంగు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### దాతృత్వం చాటిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని గుడ్డేటి జంగయ్య గత కొన్ని రోజుల క్రితం లారీ ప్రయాణంలో ప్రమాదవశాత్తు రెండు కాళ్లు తీసివేయడంతో. హైదరాబాదులోని జీకే వైద్యశాలలో చికిత్స పొందుతున్న నిమిత్తం. విషయం తెలుసుకున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. గుడ్డేటి జంగయ్యను పరామర్శించి 1,00000/ రూపాయలు జంగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ గ్రామ సర్పంచ్ కల్లెం శ్రీనివాస్ రెడ్డి , టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ యువజన యూత్ అధ్యక్షులు పాక రాములు యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు అయోధ్య యాదవ్, నాయకులు గుడ్డేటి నరసింహ, దోనూరు జంగారెడ్డి, బాలరాజు గౌడ్, గుడ్డేటి పరమేష్ పాల్గొన్నారు.





### కర్తల్ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : కడ్తాల్ మండల కేంద్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి శరణ నవరాత్రులలో భాగంగా కడ్తాల్ మండల జి ఎస్ ఆర్ యువసేన మండలాధ్యక్షులు మాదారం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించేలా అందరినీ చల్లగా చూడాలని అమ్మవారికి ప్రత్యక ప్రార్ధనలు చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్ వెంకటయ్య గౌడ్ పాండు అశోక్ రెడ్డి టిల్లు తదితరులు పాల్గొన్నారు

## 8వ రోజు చేరుకున్న ప్రతిష్ట పరిశ్రమ కార్మికుల సమ్మె



చౌటుప్పల్, వార్త మిర్రర్: ప్రతిష్ఠ కార్మికులకు వేతన ఒప్పందం చేయాలని కోరుతూ ప్రతిష్ఠ స్టాఫ్%డ% వర్కర్స్ యూనియన్ సిఐటియు చేపట్టిన సమ్మె 8వ రోజు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేయడం జరిగింది. కార్మికులు చేపట్టిన సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ మద్దతు తెలియజేసి మాట్లాడుతూ గత11 నెలలుగా కార్మికుల కు చేయాల్సిన వేతన ఒప్పందం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని తక్షణమే కార్మికులకు వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న రెండు సంవత్సరాల బోనస్ ,పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని,ప్రతిష్ఠ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దత్తు తెలియజేశారు.యాజమాన్యం మెడలు వంచడం కోసం జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీగా భవిష్యత్ లో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు బాలరాజు గౌడ్ డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్,ప్రతిష్ట యూనియన్ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశం, నాయకులు దూసరి వెంకటేశం, సత్యనారాయణ,బిక్షపతి,లలిత,శ్రీశైలం, లింగస్వామి పాల్గొన్నారు

## కెసిఆర్ కుటుంబ పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు : రేవూరి ప్రకాష్‌రెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్: మునుగోడు ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి గెలిచి మూడేళ్ల అవుతున్న మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికై కెసిఆర్ ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి అని ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా మునుగోడుపై వివక్ష చూపిన కేసీఆర్ మునుగోడు నియోజకవర్గంలో ఓట్ల అడగడానికి ఎలా వస్తారని బిజెపి రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని చీకోటి ఫంక్షన్ హాల్ లో భాజాప చౌటుప్పల్ మున్సిపాలిటీ బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేవూరి ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పలుమార్లు మునుగోడు సమస్యలు తీర్చాలని అసెంబ్లీలో కొట్లాడిన వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని ప్రశ్నించే గొంతుకలను కెసిఆర్ అసెంబ్లీలో లేకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. ఉప ఎన్నిక వస్తేనే మునుగోడు అభివృద్ధి చెందుతుందని మునుగోడు ప్రజల కోసం రాజీనామా చేసిన వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎంతోమంది ప్రజలు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు ప్రజలు గెలిపించి కేసీఆర్ కు బుద్ధి చెప్పనున్నారని రాజగోపాల్ రెడ్డి గెలుపు తథ్యం అన్నారు. రాబోయే రోజుల్లో మునుగోడులో కాషాయ జెండా ఎగరడంతో పాటు రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జీ, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగుని శంకర్, నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉబ్బు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి తెరాస పార్టీ

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 : కల్వకుర్తి మున్సిపాలిటీలో కన్యాకాపరమేశ్వరి దేవాలయం, త్రినేత్ర భవాని యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెరాస రాష్ట్ర నేత గోలి శ్రీనివాస్ రెడ్డి తధానతరం షాలువతో కమిటీ సభ్యులు టి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమం లో కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్, జూలూరి రమేష్ బాబు, శ్రీధర్, కళిమిచేర్ల రమేష్, జూలూరి సత్యనారాయణ, త్రినేత్ర భవాని యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు మల్లేష్, శ్రీకాంత్, కిరణ్, కదారి మల్లేష్,అరవింద్, రాము, సాయి, మహేష్, లక్ష్మికాంత్, పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మకొండ రాజు, ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్ సుభాష్, జిఎస్ఆర్ యువసేన నాయకులు శివకుమార్, రాజశేఖర్, గుజ్జరి గోపి.సతీష్, కిరణ్, సుమన్ నాయక్, శ్రీ ఆదివాసి, గుజ్జరీ గోపి పాల్గొన్నారు





## నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఈ రోజు సాయంత్రం ఐదు గంటలకి విగ్రహావిష్కరణ కలదని పద్మశాలి సంఘ నాయకులు కరపత్రం ఆవిష్కరించి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మంత్రులు ఎమ్మెల్యేలు విచ్చేస్తున్నారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సూరపల్లి శివాజీ, వంగరి రఘుపతి, సూరపల్లి వెంకటేశం,సంగిశెట్టి తిరుమలేష్,మేకని రామకృష్ణ సూరపల్లి జవహర్,సింగం కృష్ణ,విడెం సాయి కిషోర్, సూరపల్లి ప్రశాంత్,గర్దాస్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు




## పూర్తి ఇండ్ల నిర్మాణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహాయంలో ముందు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 29 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన మైసగాల్ల లక్ష్మీదేవి ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన మైసగళ్ళ లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొల్లు సుధాకర్ నాయకులు ఏ రాజేందర్ రెడ్డి బి. రాఘవేందర్ పాల్గొన్నారు



## శ్రీ దుర్గాదేవి ప్రత్యేక పూజా నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 29 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీలో, శ్రీ దుర్గాదేవి దసరా శరన్నవరాత్రి పంచదశ మహోత్సవములకు, సంక్షేమ సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు వడియాల శ్రీధర్, అధ్యక్షులు బొప్పని బాలరాజ్, ఉపాధ్యక్షులు మాదిరెడ్డి అనంతరెడ్డి, తోట శ్రీనివాసులు, మల్లెం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎంపీపీ పార్వతి చందు నాయక్

చందంపేట సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ : చందంపేట మండలంలోని గన్నేర్లపల్లి గ్రామంలో ఇంటింటా పోషణ అభిమాన్ జన చైతన్యందేవరకొండ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సభ్యులతో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం తెల్దేవరపల్లి గ్రామంలో సర్పంచ్ పాపా నాయక్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ రజిత రామకృష్ణారెడ్డి, హరికృష్ణ, బాబు, అచ్చాలు, చిన్న, హరి, శంకర్, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## మూడవత్ బిచ్చు కుటుంబాన్ని పరామర్శించిన పిసిసి సభ్యులు డాక్టర్ రవి నాయక్

డిండి సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం పరిధిలో డిండి మండలం కుందేలుబావి తండా గ్రామపంచాయతీ పరిధిలో మూడవత్ బిచ్చు గత రాత్రి ప్రమాదవశాత్తు మరణించగా, వారి కుటుంబ సభ్యులను మూడవత్ బిచ్చు కుటుంబ సభ్యులను పరమర్శిస్తూ,మీకు అండగా ఉంటానని, మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు చందంపేట గిరిజన సంఘం అధ్యక్షులు పాండు నాయక్, సుమీత్ రెడ్డి,చెరుకుపల్లి మాజీ ఉప సర్పంచ్ కొర్ర రవి, జరుపుల గోపి, మూడవత్ గోపాల్,రాత్లావత్ పాండు, రాత్లావత్ దశ్రు,రాజు, బక్షి పాల్గొన్నారు.

# భగత్ సింగ్ 115వ జయంతి ఉత్సవాల సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

### భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి పల్లా నర్సింహారెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ లో భగత్ సింగ్ 115 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. మొదటగా ముఖ్య ముఖ్య అతిథులు డాక్టర్ సజ్జద్ జహీర్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ... అనంతరం ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా హాజరైనసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ... స్వతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ విద్యార్థి దశలోనే దేశం కోసం స్వతంత్ర ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసి బ్రిటిష్ ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్వహించి పోరాటాలు చేసి అమరుడైన వ్యక్తి భగత్ సింగ్ అని తెలుపుతూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) భగత్ సింగ్ని ఆదర్శంగా తీసుకొని విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని విద్యార్థులు భగత్ సింగ్ నుఆదర్శంగా తీసుకోని రాజీలేని పోరాటాలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని ఏఐఎస్ఎఫ్ నిరంతరం విద్యారంగ సమస్యలపై రాజులేని పోరాటాల నిర్వహిస్తుందని సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ఏఐఎస్ఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు అన్నారు..ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అదేవిధంగా వచ్చే ఏడాది నుంచి భగత్ సింగ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని దీనికోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు కి భారతరత్న ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.మొత్తం20 మంది రక్త దానం చేయడం జరిగింది రక్త దాన శిబిరం లో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తుం బుచ్చి రెడ్డి,డాక్టర్ రవి ప్రకాష్ ,డాక్టర్ రంజిత్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరు వెంకట్రాములు,ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్,మండల అధ్యక్షులు నల్లగాసు సైదులు,పల్లె ప్రేమ్ కుమార్, డివిజన్ నాయకులు వట్టెపు శివ,గుంజి గణేష్, ఎండి మున్సన్ బాబా, చాలమల అంజి, ఎండి ముజ్జు, బొమ్మ రామాంజనేయులు, జూలూరు జ్యోతి బస్, జక్క కృష్ణారెడ్డి,ఏశామోని మల్లేష్, అన్వేష్ రెడ్డి ,గుర్రం భాస్కర్ ,అంజి ,విశ్వా, వినయ్, వాజిద్ ,శివ యాదవ్ ,అంజి ,గోరేటి అనిల్ ,చారి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి

### దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్



దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ : పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని 10వ వార్డులో రూ.30లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తా అని ఆయన తెలిపారు.పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.రోడ్డు పనులను నాణ్యతతో త్వరగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, వైస్ చైర్మన్ రహత్ అలీ,రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,వాడిత్య దేవేందర్,స్థానిక కౌన్సిలర్ మూడవత్ జయప్రకాష్ నారాయణ,పొన్నబోయిన సైదులు,మల్లేశ్వరిశ్రీశేలం,కమిషనర్ వెంకటయ్య,ఏఈ రాజు,బోడ్డుపల్లి కృష్ణ,నల్లగసు సత్యనారాయణ, జయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమాఖ్య నాయకులకు స్వాగతం పలికిన నారాయణపురం ఆర్టీసీ ఉద్యోగులు



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య సమావేశనికి మునుగోడు వెళుతూన్న సమాఖ్య కమిటీ నాయకులకు మండల కేంద్రంలో ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు కె. రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పని చేసే 47,000 మంది ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటిని పరిష్కరించే వారికే మునుగోడు ఉపఎన్నికల్లో మా మద్దతు వుంటుంది అని అన్నారు. నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎం.వి చారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రగతి భవన్ లో ఆర్టీసీ ఉద్యోగుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య నాయకులు ఈ.శంకరయ్య, కత్తుల యాదయ్య,బి.జె.ఎమ్ రెడ్డి, నియోజకవర్గ ఉద్యోగుల సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ గణం నర్సింహ్మా కురుమ, మండల ఆర్టీసి ఉద్యోగులు సిలువేరు రాములు,సిలువేరు మల్లేష్ కుమార్,కొండయ్య ఇతగోని యాదయ్య,సీఎచ్.రవి కిష్టం శ్రీను తదితరులు పాల్గొన్నారు

## రజకులపై దాడి అమానుషం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోజరాజు ప్రశాంత్



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 29 ఆమనగల్లు: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో అన్యాయంగా పద్మశాలి కులస్తులు.. రజక కులస్తులపై దాడికి పాల్పడ్డారు. రజక కులస్తుల మహిళలను, నాయకులను దారుణంగా దాడి చేసారు. ప్రభుత్వం రజకులకు గతంలో భూమిని ఇచ్చింది. ఆ భూమిలో మొన్న ఐలమ్మ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అది జీర్ణించుకోని పద్మశాలి కులస్తులు ఈ భూమి మీది కాదు అని,ఐలమ్మ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నం చేయగా తోపులాట జరిగి రజక కులస్తుల పై దాడి జరిగింది. నిజానికి ప్రస్తుతం ఆ భూమి రజకులదే అని ధరణిలో ఉంది. ఇంత అన్యాయంగా,రాజకీయ పలుకుబడితో రజకులపై దాడిని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్/ న్యాయవాది భోజరాజు ప్రశాంత్ ఖడిస్తూ,దాడి చేసిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా రజక కులస్తులు ఏకమై న్యాయం కోసం పోరాటం చేస్తామని అన్నారు.

# దేవరకొండలో భారీ వర్షం

**జలమయంగా తయారైన రోడ్లు**

**నామమాత్రంగా పనులు చేసి వదిలించుకున్న ఎన్ హెచ్ అధికారులు**




దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి దేవరకొండ ప్రధాన రహదారి రోడ్లు, మరియు పట్టణంలో నీ వీధులు జలమయంగా మారాయి. గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి డిండి రోడ్, పాత పెట్రోల్ బంక్, హరిజనవాడ, మహాలక్ష్మి వృద్ధాశ్రయం వద్ద నీరు మోకాళ్లోతు చేరి వాహనదారులకు ఆటగంగా మారింది , ఆకాశానికి చిల్లులు పడినట్టుగా గంటల కొద్ది వర్షం కురుస్తూనే ఉండడంతో దసరా పండుగ ముందు ప్రజలు సామాన్లు, బట్టలు కొనడానికి వచ్చినవారు, అలాగే వ్యాపారస్తులు, రోడ్లపై చిరు వ్యాపారం నిర్వహించుకునే వారికి, తీవ్ర అంతరాయం ఎదురయింది, వర్షంతో పట్టణ మొత్తం రోడ్లన్నీ ధ్వంసం కావడంతో నడవలేని పరిస్థితి ఎదురైంది ముఖ్యంగా దేవరకొండ పట్టణంలోని నేషనల్ హైవే అథారిటీ ఎన్ హెచ్ 67 అధికారులు ఏర్పాటు చేసిన సైడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం సరియైన దిశలో లెవలింగ్ లో నిర్మించకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లోకి నీరు పోకపోవడంతో ప్రధాన రహదారి పై మోకాళ్లోతు నీళ్లు నిలవడంతో ఎన్ హెచ్ అధికారులపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# దేవరకొండ నియోజకవర్గంలో రెండు చోట్ల పిడుగుపాటు



దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గంలో గురువారం సాయంత్రం ఉరుముల, మెరుపులతో భారీ వర్షం కురిసింది. దేవరకొండ పట్టణంలో చందంపేట మండలంలో రెండు చోట్ల పిడుగుపడింది. దేవరకొండ పట్టణంలోని అయ్యనగర్ లో కొర్ర దేవ ఇంటి ప్రహరి గోడపై పిడుగుపడటంతో ప్రహరి గోడ పూర్తిగా కూలిపోయింది. ఆ శబ్దనికి ఇంట్లో ఉన్నవారు భయాందోళనకు గురయ్యారు. అయ్యప్పనగర్ లోని పలు గృహాలలో లైట్లు, ఫ్యాన్లు కాలిపోయాయి. బుధవారం రాత్రి సమయంలో మెరుపులతో కురిసిన వర్షానికి చందంపేట మండలం మూలా తండాలో మూడావత్ జూలియా ఇంటిగోడకు పగుళ్లు వచ్చాయి. ఇంట్లో ఉన్నా సామగ్రి ఫ్రీజ్,టివి, కరెంట్ సంబదించిన తదితర సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. పిడుగుపాటుకు సుమారుగా ఒక లక్ష రూపాయలు వరకూ నష్టం జరిగిందని గ్రామ సర్పంచ్ లోక్యా నాయక్ తెలిపారు.. ఆర్థికంగా నష్టపోయిన బాధితున్ని ప్రభుత్వం నుండి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.



## అర్హత లేని ఎక్సరే & సిటీ స్కాన్ సెంటర్‌లపై డిఎంహెచ్వోకి విద్యార్థి సంఘాలు వినతి పత్రం

దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణ ప్రాంతాల్లో అర్హత లేకుండా ఎక్సరే & సిటీ స్కాన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ గిరిజన విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా డిఎంహెచ్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతం గిరిజన ప్రాంతం కావడం వలన అర్హత లేకుండా ఎక్స్రే అండ్ సిటీ స్కానింగ్ నిర్వహించడం వలన అధిక డబ్బులు గండుకోవచ్చన్న ఉద్దేశంతోటి వారు ఈ విధంగా సెంటర్ లని నడిపిస్తున్నారు. విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు, జివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాట్రావత్ రాజు నాయక్,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ 13 వార్డులో స్వర్ణముఖి కాల్వను పరిశీలించిన మున్సిపల్ అధికారులు

దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి దేవరకొండ ప్రధాన రహదారి రోడ్లు, పట్టణంలో వీధులన్ని జలమయంగా మారాయి.దేవరకొండ పట్టణములో 13 వ వార్డు లో గల నాయినోని కుంట నిండడంతో స్వర్ణముఖి కాల్వ నిండా వర్షం నీరు పోతుండటంతో 13వ వార్డు కౌన్సిలర్ పులిజాల లక్ష్మిశ్రీనివాసులు మున్సిపల్ అధికారులకు తెలియజేసారు.వెంటనే అధికారు లూ స్పందించి కుంటను, స్వర్ణముఖి కాల్వ ను మునిసిపల్ కమిషనర్, మునిసిపల్ చైర్మన్ , శానిటరీ ఇన్స్పెక్టర్ తో కలిసి సందర్శించారు. స్వర్ణముఖి కాల్వ వెంబడి ఉన్న ఇంటివారు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు..



## పోతురాజు పిచ్చమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన గరిడేపల్లి మండల రైతు సంఘం అధ్యక్షులు పోతురాజు చంద్రయ్య తల్లి పోతురాజు పిచ్చమ్మ దశదిన కార్యక్రమంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు



## కార్యకర్తలే టిఆర్ఎస్ పార్టీ కి పునాది

### కార్యకర్తలకు అండగా టీఆర్ఎస్

### ప్రమాదవశాత్తు మరణించిన టీఆర్ఎస్ కార్యకర్త కుటుంబ సభ్యులకు బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా సెప్టెంబర్ 29 : నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త నామినీకి 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్వయంగా కుటుంబ సభ్యుల ఇంటి వద్దకు వెళ్లి అందజేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూకార్యకర్తలకు అన్నివిధాల టీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. గురువారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలోని పార్టీ లో కార్యకర్త గా ఉంటూ ప్రమాదవశాత్తు మృత్యువాత పడిన గుండెబోయిన సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించినారు ప్రతీ కార్యకర్త ఇంటికి కేసీఆర్ పెద్ద దిక్కులా ఉంటారని స్పష్టం చేశారు. పార్టీ కి కార్యకర్తలే పునాది అని కార్యకర్తల కోసం టీఆర్ఎస్ పార్టీ 18 కోట్ల రూపాయలను ఇన్సూరెన్స్ గా చెల్లిస్తుందన్నారు. కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించడం ద్వారా వాళ్ళ ఇంటికి పెద్ద దిక్కులా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలుస్తుండన్నారు.గ్రామా స్థాయి నుంచి పార్టీ నిపటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమైందన్నారు.టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా పార్టీ కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన ప్రమాద బీమా పథకం లో సభ్యత్వం తీసుకోవాలని పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు.

# తెరాసలో చేరిన కాంగ్రెస్, బిజెపి శ్రేణులు

## గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా

పరకాల : వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు తెరాసలో చేరుతున్నట్లుగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి తోడుగా ఉండాలనే ఆకాంక్షతో పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గులాబీ దళంలోకి చేరుతున్నారని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను గమనించి వాటిపై ప్రజల్లో అవగాహన కలిగేలా విధంగా ప్రతి ఒక్కరూ కార్యకర్త కృషి చేయాలన్నారు. బిజెపి పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మండల అధ్యక్షుడు చింతరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ఆముందలపల్లి అశోక్, మండల యూత్ కార్యదర్శి రాకేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు పల్లబోయిన మహేష్ , తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు పల్లెబోయిాన. రాజయ్య, పల్లెబోయిాన.ఓదెలు, పి రమేష్, వీ ప్రశాంత్, పీ రాజు, పి నరేష్, పి



వంశీ, పి సంపత్, ఎం రవీందర్, సిహెచ్ మధు, సిహెచ్ మనోజ్, పి ఓదెలు, ఈ కృపాకర్, ఈ లడ్డూ. చెల్పూర్ అంజి, శనగరపు కృపాకర్, కీర్తి స్వామి,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ లే-అవుట్ స్థలాలు వాటి డాక్యుమెంట్లు మాయం

## ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి



హుజూర్ నగర్ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం ఆక్రమణకు గురైన మున్సిపల్ లేఅవుట్ భూములను పత్రికా ,మీడియా మిత్రులతో యుక్తంగా పరిశీలించడం జరిగింది మొదట హుజూర్ నగర్ మున్సిపాలిటీలోని సాయిబాబా థియేటర్ పక్కన ఉన్న మున్సిపల్ అవుట్ ప్లాట్ సర్వేనెంబర్ 207 208 209 211 212 లలో 5510 గజాలను పరిశీలించి విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి 08.03 2017 లో 14వ ఆర్థిక సంఘం 2015 -16 నిధులనుండి 70 లక్షల వ్యయంతో సమీకృత మార్కెట్ సముదాయానికి లే అవుట్ స్థలంలో మార్కెట్ కు కేటాయించిన భూమి లో శంకుస్థాపన చేసి యున్న శిలాఫలకాలను చూపి ఈ భూమిని నాటి నగర పంచాయతీ పాలకవర్గంలో ఉన్న కౌన్సిలర్లు నేడు మున్సిపాలిటీలో కూడా ఉన్న భూమిని అమ్మకాలను ఆక్రమణలను నిలుపుదల చేయలేకపోయారన్నారు. అనంతరం పద్మశాలి భవన్ ప్రక్కన గల సర్వేనెంబర్ 206 నందు 2350 గజాలను పరిశీలించి చిన్న గది నిర్మించి దానికి ఇంటి నెంబర్ ఇచ్చి మరీ లేఅవుట్ స్థలాన్ని కబ్జా చేసి అమ్మకాలకు పెట్టారని విమర్శించారు తదుపరి విపిఆర్ వెంచర్ లో సుమారు 2000 గజాలను పరిశీలించి యథేచ్ఛగా ఆక్రమించారని దొంగల ముఠాలా మున్సిపల్ లేఅవుట్ భూముల డాక్యమెంట్ల కు దొంగలు పడుతున్నారని ఎవరు దొంగలించారో కనీసం మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడంలేదని హుజూర్ నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను లేఅవుట్ భూములను స్వాధీనం చేసుకోవాలన్న ఆర్డిఓ పట్టించుకునేది లేదు రెవిన్యూ పోలీస్ మున్సిపల్ అధికారులు భూముల ఆక్రమణ దొంగలకు సహకరిస్తున్నారని జిల్లా స్థాయి అధికారులు కానీ రాష్ట్ర స్థాయి అధికారులు గాని పట్టించుకోకపోవడం దుర్మార్గమని పీసీసీ మాజీ ఛీఫ్,నల్గొండ ఎంపీఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు గత 9 నెలలుగా జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయకుండా కలెక్టర్ ఎమర్జెన్సీ పవర్స్ పేరుతో పనులు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎదురుగా శుక్రవారం ధర్నా నిర్వహించడం జరుగుతుందని వాటి ధర్నాలో తాను కూడా పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరుమల్లిఖార్జున్, కౌన్సిలర్లు కస్తాల శ్రవణ కుమార్,కోతి సంపత్ రెడ్డి,తేజావత్ రాజా,కారింగుల విజయ వెంకటేశ్వర్లు, వెలిదండ సరితా వీరారెడ్డి,బొల్లెద్దు ధనమ్మ జైలు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల వినయ్, కస్తాల రవీంద్ర,రెడపంగు రాము పాల్గొన్నారు.

# కోటి మంది తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్



దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ : ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల గ్రౌండ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ఇస్తున్న దసరా కానుక చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....బతుకమ్మ చీరల కార్యక్రమంతో నేతన్న జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపడం జరిగింది అని ఆయన అన్నారు. బతుకమ్మ కానుక చరిత్రాత్మకం అని ఆయన అన్నారు.తెలంగాణ ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.కోటి మంది తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన తెలిపారు. మనదైన సంస్కృతి , ప్రకృతి ని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ జాతికి మాత్రమే సొంతం అని ఆయన అన్నారు. పాలనలోనే మహిళలకు సముచిత గౌరవం దక్కిందని అన్నారు. వారి అభ్యున్నతికి దేశం లో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమ ప్రాధాన్యమిస్తున్నదని ఆయన చెప్పారు.2014 కు ముందు గతం లో పాలించిన పాలకులు ఏ మత సంప్రదాయాలను, సంస్కృతుల ను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన హెద్దేవా చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలు మన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమని ఆయన అభివర్ణించారు. 2014 కు ముందు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలు లేవన్న ప్రజల ను ప్రేమించే ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాకే ఈ పథకాలు వచ్చాయన్న విషయాన్ని గమనించాలి అని కోరారు.. ప్రజల పై ప్రేమ ఉన్నప్పుడే అటువంటి పథకాలు వస్తాయన్న మంత్రి మోడీ సొంత రాష్ట్రం లో ప్రజలు తెలంగాణ తరహా పథకాల కోసం డిమాండ్ చేస్తున్నారన్నారు.. ఆ కారణం తోనే టిఆర్ఎస్ ప్రభుత్వం పై మోడీ ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పూనుకుంటుందని ఆయన ఆరోపించారు.ఈ బతుకమ్మ చీరలకు రూ. 339.73 కోట్ల ఖర్చు చేస్తుంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య,ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ రహత్ అలీ,రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,వాడిత్య దేవేందర్,పొన్నబోయిన భూదేవి సైదులు,తస్కిన్ సుల్తాన్,మల్లేశ్వరిశ్రీశైలం,కమిషనర్ వెంకటయ్య,ఏఈ రాజు,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,కో-అప్షన్ సభ్యులు తాయబ్ పాతిమా, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# జగతికి మూలం.. శక్తి స్వరూపిణి..దుర్గామాత

బాలాపూర్, వార్త మిర్రర్ : బడంగ్పేట్ కార్పొరేషన్, మీర్పేట్ కార్పొరేషన్లో పలు అమ్మవారి మండపాలను సందర్శించి మహేశ్వరం నియోజకవర్గం బిజెపి రాష్ట్ర నేత, మాజీ సింగిల్విండో చైర్మన్, కోలన్ శంకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మానవాళికి ధైర్య సాహసాలు విశ్వాసని నింపే శక్తిస్వరూపిణి దుర్గా దేవి అన్నారు. అమ్మవారి నవరాత్రులు సమాజానికి దిక్సూచిగా నిలుస్తాయన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలు యావత్ ప్రజానీకం ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండాలని అని ప్రార్థించినట్లు కొలను శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద యువజన సంఘాల సభ్యులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





## కరెంట్ మోటార్ల దొంగలు అరెస్ట్

పరకాల : వార్త మిర్రర్ : పరకాల,నడికూడ మండలాలలోని వివిధ గ్రామాల వ్యవసాయ బావుల వద్ద కొంత కాలంలో కరెంటు మోటారు దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పరకాల పోలీసులు రంగంలోకి దిగి వలపన్ని మోటారు దొంగలను పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కేతిరి రాజు,కేతిరి లక్ష్మి విలాసాలకు డబ్బులు సరిపోవటంలేదని ఈ మోటార్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది.వీరి వద్ద నుండి 7 కరెంటు మోటార్లు,25 కేజీ ల కాపర్ వైరు (వీటి మొత్తం విలువ 1,50,000) లను స్వాధీన పరచుకున్నారు.ఈ ఇద్దరిలో కేతిరి లక్ష్మి ఇంతకుముందు దొంగతనం చేసిన అనుభవం ఉంది.డబ్బు కోసమే దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నట్లు పరకాల ఏసిపి శివరామయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల సిఐ కిషన్,ఎస్ఐ ప్రశాంత్ బాబు,కానిస్టేబుల్ దేవేందర్,సుధాకర్, కృష్ణ,అశ్విని,హెూం గార్డ్ లను సుధాకర్,రామన్నలను అభినందించారు.



## దుర్గ మాతకు జడ్పీ చైర్పర్సన్ ప్రత్యేక పూజలు

రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని గోరి కొత్తపల్లి రామాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో వరంగల్ జడ్పీ చైర్పర్సన్ భూపాల్ పల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయం భక్తులతో కలిసి లలిత పారాయణం కార్యక్రమం నిర్వహించారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, గోరి కొత్తపల్లి మండల అధ్యక్షుడు మట్టి సంతోష్, రేగొండ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038